# SENIOR CITIZEN WELFARE ASSOCIATION.

## సమావేశ చర్చలు, ప్రతిపాదలు మరియు తీర్మానాలు.

**సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘు 39వ సమావేశపు నివేదిక (Minutes)**

**తేది:** 9 నవంబర్ 2025

**సమయం:** సాయంత్రం 5:00 గంటలకు

**వేదిక:** సీనియర్ సిటిజన్ భవన సమావేశ మందిరం

సంఘుము యొక్క 39వ సమావేశము 9 నవంబర్ 2025 న సాయంత్రం 5:00 గంటలకు సీనియర్ సిటిజన్ భవన సమావేశ మందిరంలో నిర్వహించబడింది. కార్యక్రమ సూచిక (agenda) ప్రకారం, ఈ క్రింది చర్చలు, కృతజ్ఞతా ప్రకటనలు, మరియు తీర్మానాలు సభ్యుల ముందు ప్రవేశపెట్టబడ్డాయి మరియు వారిచే ఆమోదించబడ్డాయి.

**1. స్వాగతోపన్యాసం (Welcome Address):**

ప్రధాన కార్యదర్శి, శ్రీ వి. నరసింహ రావు గారు, సంఘుము యొక్క 39వ సమావేశానికి విచ్చేసిన సభ్యులందరికీ ఆత్మీయ స్వాగతం పలికారు.

**2. వేదికాలంకరణ (Invitation to the Dias):**

ప్రధాన కార్యదర్శి కార్యనిర్వాహక వర్గ సభ్యులందరినీ వేదికపైకి సాదరంగా ఆహ్వానించారు.

**3. జన్మదిన అభినందనలు - నవంబర్ (Birthday Wishes - October):**

నవంబర్ మాసంలో జన్మదినం జరుపుకుంటున్న సభ్యులను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు:

- టి. వెంకులు గౌడ్ గారు - 08/11/1947 – 78వ జన్మ దినోత్సవం.

సమావేశానికి హాజరు కాలేకపోయినప్పటికీ, పరోక్షంగా స్మరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన సభ్యులు:

- శ్రీ రమణ ముని శ్రీనివాస రావు గారు - 19/11/1948 – 77వ జన్మ దినోత్సవం.
- శ్రీ ఆర్. యం. శ్రీకంఠన్ గారు - 17/11/1947 – 84వ జన్మ దినోత్సవం.
- శ్రీ ఆర్. నాగేందర్ కుమార్ గారు - 08/11/1956 – 69వ జన్మ దినోత్సవం.
- శ్రీ జి. బండప్ప గారు – 30/11/1958 – 67వ జన్మ దినోత్సవం.
- శ్రీ యన్. జనార్ధన మూర్తి గారు – 05/11/1962 – 63వ జన్మ దినోత్సవం.
- శ్రీ టి. దేవేందర్ రెడ్డి గారు – 24/11/1944 – 81వ జన్మ దినోత్సవం.
- శ్రీ యం. చలపతి రావు గారు – 08/11/1949 – 76వ జన్మ దినోత్సవం.

## 4. 3వ సీరీస్ చీటీ పాట - 7వ చీటీ (3rd Series Chit Auction - 7th Chit):

ఈ ఏడవ చీటీ డ్రాను శ్రీ జి. వెంకటేశ్వర రావు గారు నిర్వహించారు.

ఈ లక్కీ డ్రా విజేతగా శ్రీ ఎ. రాములు(భజన) గారు నిలిచారు.

## 5. ఆరోగ్య పరిరక్షణ – స్టార్ హాస్పిటల్స్ తో యం. ఓ. యు. (MOU with Star Hospitals):

సీనియర్ ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం నవంబర్ 6వ తేదీ 2025న స్టార్ హాస్పిటల్స్ తో అవగాహన ఒప్పందం సంతకం చెయ్యడమైనది. ఈ ఒప్పందం ప్రకారం 60 వసంతాలు పూర్తి చేసుకున్న వారంతా ఉచితంగా వారి పేరును గూగుల్ ఫామ్ ద్వారా నమోదు చేసుకొని ఉచితంగా సభ్యత్వం తీసుకోవచ్చు. వయస్సు ఋజువు కోసం ఆధార్ కార్డ్ గాని, పాస్పోర్ట్ గాని లేదా ఏ ఇతర ప్రభుత్వ ఆధారిత ఋజువునైనా అప్ లోడ్ చెయ్యాలి. గూగుల్ ఫామ్ సమర్పించిన 30 రోజుల తరువాత సభ్యత్వం అమలులోకి వస్తుంది.

### ఉపయోగాలు:-

1. **ఔట్ పేషెంట్ సేవలుః**
   - ఫ్రీ ఔట్ పేషెంట్ రిజిస్ట్రేషన్.
   - మొదటి ఒపి కన్సల్టేషన్ 50% తగ్గింపు, ఆ తరువాత సంప్రదింపులకు 30% తగ్గింపు.
2. **వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు ఆరోగ్య పరీక్ష ప్యాకేజీలు:- Diagnostics & Health Packages**
   - వ్యాధి నిర్ధారణ పరీక్షలు 20% తగ్గింపు (ఇతర ఆసుపత్రి వైద్యులు సూచించినవి కాకుండా)
   - ఆరోగ్య పరీక్ష ప్యాకేజీలు 15% తగ్గింపు

3. **ఇన్ పేషెంట్ సేవలు:-**

- నగదు చెల్లింపు మొత్తం బిల్లు పై 10% తగ్గింపు.

4. **అంబులెన్స్ సేవలు:- Ambulance Services**

- 10 కిలోమీటర్ల లోపు ఉచితంగా 24x7 అంబులెన్స్ సేవలు.

5. **ఔషధ శాల (ఫార్మసి:- Pharmacy Benefits**

- రూ. 1000.00 దాటిన బిల్లుపై 10% తగ్గింపు.
- మందులు తిరిగి పొందుటకు 10 కిలోమీటర్ల లోపు ఉచితంగా ఇంటికి బట్వాడా చేయబడును (Free home delivery).

**6. ఉచిత ఆరోగ్య శిబిరం ( Free Health Camp):**

నవంబర్ 23, 2025న స్టార్ హాస్పిటల్స్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయబడుతుంది.

**7. ఆత్మీయ సమావేశం - కార్తీక వనభోజనాలు (Get-together - Karthika Vanabhojanalu):**

2025 నవంబర్ మాసంలో 13వ తేదీన కార్తీక వనభోజనాలతో కలిపి మన సంఘ భవన ప్రాంగణంలో (In-home నిర్వహించాలని ఇదువరలోనే నిర్ణయించబడింది. ఇందులో పాల్గొనే సభ్యులందరూ ప్రతి ఒక్కరూ రూ400/- చొప్పున చెల్లించాలి. కార్తీక వనభోజనాల కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొనసాగుతుంది.

**8. ఎల్డర్ కేర్ ఐడ్ సంస్థ సేవలు:**

హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, పాల్ కోడ్ నగరాలలో ఈ సంస్థ సేవలను అందిస్తుంది. ఇది సీనియర్ సిటిజన్ లకు అవసరమైన బ్యాంకు పనులలో, ఆసుపత్రి సందర్శన మొదలైన అన్ని పనుల్లో మనకు సహాయాన్నిస్తారు. అవసరమైన వారు 8123400400 నంబరుకు ఫోన్ చేసి గాని, www.elderaid.in వెబ్ సైట్ ద్వారా గాని సంప్రదించవచ్చు.

**9. అధ్యక్షుల వారి ఆలోచనాత్మక సందేశం (President's Thought provoking Message):**

అధ్యక్షుల వారు కొన్ని ఆలోచనాత్మకమైన సందేశాలను సభ్యులతో పంచుకున్నారు:

దయచేసి ఏ సభ్యుడూ ఇతరుల నమ్మకాలను, మనోభావాలను దెబ్బతీసే సందేశాలను, మతపరంగా కాని, రాజకీయ పరంగా కాని ఇతరులను కించపరిచేవిధంగా కాని, అసభ్యపదజాలాలతో కూడిన సందేశాలు గాన్ని పెట్టవద్దని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఒక అనుభవాన్ని తెలిపారు: "ఇంతకు ముందు తను పనిచేసిన పాఠశాల మాజీ విద్యార్థులందరూ కలిసి ఒక వాట్స్ ఆప్ గ్రూప్ ఏర్పాటు చేసుకున్నారు. ఆ విద్యార్థులందరూ తమను తాము నియంత్రణలో పెట్టుకొనడానికి వాళ్ళ ఉపాధ్యాయుడినైన నన్ను ఆ సమూహంలో చేర్చుకున్నారు. అందులో హిందువులు, ముస్లిమ్లు, క్రిస్టియన్లు ఉన్నారు. ఏ మతస్థుడి పండగైనా మిగిలినవారు అతడి ఇంటికి వెళ్ళి అభినందనలు తెలిపి వస్తారు. మరో విషయం ఏంటంటే ఆ గ్రూప్ లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ యస్, సిపియం పార్టీల వాళ్ళు ఉన్నారు. ఆ మధ్య ఒక ముస్లిం వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పదవి వచ్చింది. మిగిలిన పార్టీల వాళ్ళంతా రాజకీయాలను మరిచి అతనిని అభినందించారు. మరో బిజెపి వ్యక్తి కిషన్ రెడ్డి గారికి శాలువా కప్పిన ఫొటో ను గ్రూప్ లో పెడితే అతన్ని కూడా పార్టీలకు అతీతంగా అందరూ అభినందించారు. ఇది కదా మత సామరస్యం అంటే, రాజకీయ సమైక్యత అంటే అనిపించింది. నిజమే 50 సంవత్సరాలలోపు వాళ్ళే అంత హుందాగా ఉంటే 70 దాటినవాళ్ళం మనం ఉండలేమా అనిపించింది. నా ఉద్దేశ్యం అందరూ గ్రహించారనుకుంటున్నాను.

ఇప్పటివరకు మన అసోసియేషన్ పట్ల రాజకీయ నాయకులలోనూ, అధికారుల్లోనూ, కాలనీవాసుల్లోనూ అత్యంత గౌరవం ఉంది. అనవసరమైన చిన్న చిన్న విషయాలపట్ల వ్యక్తిగత భేదాభిప్రాయాలవల్ల సంఘ పరువు దిగజారే విధంగా ప్రవర్తించకండి. అందుకు దోహదపడే సందేశాలను గ్రూప్ లో పెట్టకండి. ఎవరైనా అసంబద్ధంగా లేదా అనవసరంగా అనిపించే సందేశం పంపితే, దానిని పట్టించుకోకుండా వదిలేయండి. ఆ సందేశం పంపిన సభ్యుడు ఆరోగ్యంగా, చురుకుగా ఉన్నారని మనకు తెలియజేస్తున్న సూచనగా భావించండి అంటూ అధ్యక్షులు తన ప్రసంగాన్ని ముగించారు.

### 9. వందన సమర్పణ (Vote of Thanks):

చివరగా, శ్రీ వి. నరసింహ రావు గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.